Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :05 సంచిక : 56 పేజీలు 8 వెల : 5 ఆదివారం 30 ఆగస్టు 2026






## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

**- తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు. వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో మిగతా2లో...

## అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చాం

- సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్
- మన ఆరోగ్యం ..మన ఫోన్‌లోనే
- గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే
- గిరిజన ప్రాంతాల్లో సెల్ టవర్ ద్వారా కనెక్టివిటీ పెంచుతాం
- గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే అందేలా చేస్తాం
- అరకు పర్యటనలో సిఎం చంద్రబాబు




**పాడేరు ఆగస్టు 29:** ఏజెన్సీ ప్రాంతానికి వస్తే కొత్త శక్తి, ఉత్సాహం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరు జిల్లా అరకులోయ మండలం గన్నెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. ఆ రోజుల్లోనే ఆయుర్వేద వైద్యం గిరిజనులకు అందించిన వ్యక్తి అల్లూరి సీతారామ రాజు. ఆయన సేవలకు గుర్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టాం. సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్. మీకు అనారోగ్యం వస్తే విశాఖ, పాడేరు వెళ్లాల్సి వచ్చేది. మీ ఆరోగ్యం మీ ఫోన్‌లో ఉంది. ఎక్కడికి వెళ్లినా మీ ఆరోగ్యం ఫోన్‌లో చెక్ చేసుకోవచ్చు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలని సంకల్పించాం. గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వానిది. ఏజెన్సీ ఏరియాలో మరికొన్ని సెల్‌టవర్లు పెట్టించి కనెక్టివిటీ పెంచుతాం. గిరిజనుల ప్రతి ఒక్క సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం. 3 నెలల్లో ఇక్కడ ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరుస్తాం. ఏ వైద్య పరీక్ష అయినా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేలా ఏర్పాట్లు చేస్తాం. మిగతా2లో...

## ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

**ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మిగతా2లో...

## కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

- భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం "అశ్వత్థ నారాయణ వివాహం"
- అరణ్యారామంలో రావి, వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు



2లో



## నేనే నమ్మకద్రోహినే అయితే జైలులో ఎలా ఉంటా..?

**వైసిపి దుష్ప్రచారాలపై విజయసాయి మండిపాటు**

**అమరావతి, ఆగస్టు 29:** తాను ఏనాడూ నమ్మకద్రోహం పనులు చేయలేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. తనపై నమ్మకద్రోహి అంటూ వైకాపా కోటరీ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. ఈమేరకు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖ విడుదల చేశారు. 'నేను నమ్మకద్రోహినే మిగతా2లో...

## 31 వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం

- నిర్వాసితుల కోసం రూ.4.07 కోట్ల నిధుల విడుదల
- ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం



2లో

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోంది

- 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'
- క్రీడా దినోత్సవ ముగింపు సభలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



**తిరుపతి, ఆగస్టు 29:** అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ.. భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు కానున్నాయని తెలి పారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడమీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ సింధు, పు÷-లలెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు. అరకు నుంచి తిరుపతి వరకు, మిగతా2లో...

## వక్ఫ్ సంస్థల పురోగతిపై చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష



**అమరావతి, ఆగస్టు 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు, వక్ఫ్ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ సంస్థల సందర్శనలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ అంశాలు, కొనసాగుతున్న వివిధ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా ఉన్న వక్ఫ్ సంస్థల సంఖ్య, ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు ఇప్పటి వరకు సందర్శించిన సంస్థలు, సందర్శనలకు సంబంధించిన ఆధారాలు, ఇంకా సందర్శి ంచాల్సిన సంస్థలు, వాటిని మిగతా2లో...



## బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**- తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే ఛాన్స్**

**విశాఖపట్టణం, ఆగస్టు 29:** బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని.. ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల్లో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం మిగతా2లో...

# అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్నాం.. దీంతో నేను సంతృప్తి చెందడం లేదు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం. అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజలకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది' అని సీఎం తెలిపారు. గన్నెల పంచాయతీ ఆర్.కె.నగర్‌లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు.. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణీతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 మంది జనాభా ఉండగా.. ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని, అందుకు గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ తన కుమార్తె నీట్ శిక్షణలో ఉందని తెలుపగా.. శెభాష్ అన్న ముఖ్యమంత్రి.. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలని చదివించాలన్నారు. మహిళలతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు.. ఏం చేయబోతున్నారు? అని ప్రశ్నించారు. అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని పథకాలు మీ వరకు చేరుతున్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు రాకను పురస్కరించుకొని ఆర్.కె.నగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ దిశగా సంజీవని వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కనెక్టివిటీ పెంచేందుకు కూడా మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలు భారం కాదని.. పిల్లలే మన సంపద అని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందాలని సూచించారు. యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను కూడా ప్రోత్సహించి ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. కొండ ప్రాంతాల్లోని వారికి వైద్య సేవల కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండకూడదనేది తన సంకల్పమని ఉద్ఘాటించారు. దీని కోసమే సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంజీవని కార్యక్రమం రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను పెద్ద ఆస్పత్రికి డ్రోన్ల ద్వారా తరలించి పరీక్ష చేసి చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు వైద్యసేవలందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. 104 వాహనాల ద్వారా సంచార వాహనాలు వైద్య పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. గిరిజనులతో పాటు రాష్ట్రంలో ప్రతీ పౌరుడి ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఏ కుటుంబమూ పేదరికంలో ఉండకూడదన్నదే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్- 3 మేమే తీసుకువచ్చాం. గత పాలకులు నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దానిని రద్దు చేసింది. ఈ అంశంపై అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలోనే తీసుకువస్తాం. ఐదు సూత్రాలతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు చేశాం. అడవితల్లి బాట పేరుతో రూ.1000 కోట్లతో 900 కిలోమీటర్ల రహదారులు వేశాం. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు, సోలార్ రూఫ్ టాప్‌ను కూడా ఏర్పాటు చేస్తాం. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెరిగేలా అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగింది. హోం స్టేల ద్వారా ఆతిథ్యం ఇస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుంది. మన ప్రాంతానికి వచ్చే పరిశ్రమల్లో గిరిజన యువత ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలన్నదే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'అత్యవసర వైద్య సేవలను అందించేందుకు జిల్లాలో 150 వాహనాలతో ఎమ్జంగ÷న్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉంది. కొండ ఎంత దూరంలో ఉన్నా... వైద్యం మీ దగ్గరకు రావాలి. మంచి వైద్యం అందాలి. ప్రతి గిరిజన బిడ్డ అందరిలా ఆరోగ్యంగా ఎదగాలి.. అందుకే సంజీవని తీసుకువచ్చాం. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. అదే నిజమైన అభివృద్ధి. గిరిజన ప్రాంతాలకు మంచి వైద్య సేవలు అందేలా రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్టక్చ్రర్ కంప్లీషన్ మిషన్ తెస్తున్నాం. సికిల్ సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10,000 పెన్షన్ అందిస్తున్నాం. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలి. అందుకే ఎఎ÷ు మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నాం. ఎఎ÷ు, ఔఇఇ÷ు వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నాం. గిరిజన రైతులు తమ ఉత్పత్తితో ప్రపంచ స్థాయి బ్రాండ్ సృష్టించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వా మ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వా మ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చిం చనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి.భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించను న్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించ నున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్ కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాం ఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. 25వ వార్షికో త్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగను ంది. 2017 నుంచి భారత్ అక్షలో పూర్తి సభ్యదేశ ంగా కొనసాగుతోంది. సమావేశంలో భద్రత, అనుసం ధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించ నున్నారు. సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావే శాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభో త్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారస త్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృ తిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

# కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

**మంగళగిరి, ఆగస్టు 29:** ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు అన్నారు. హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి, వేప మొక్కల నాటే కార్యక్రమంలో నాగబాబు, సతీమణి పద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రావి, వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయ పరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం అన్నారు. ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహంభారతీయ సంప్రదా యంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమూర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్ కి, నాకూ ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డువచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పురిటిగడ్డ అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అరణ్యారామం డిజైన్లు పరిశీలించిన నాగబాబు** రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం 24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు.

ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు నాగబాబు కి వివరించారు. అలాగే తాడేపల్లి పరిధిలోని అటవీ ప్రాంత వివరాలను తెలియజేశారు.

# 31 వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభం

- నిర్వాసితుల కోసం రూ.4.07 కోట్ల నిధుల విడుదల

- ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం

**అమరావతి, ఆగస్టు 29:** వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం ఈ నెల 31న జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు స్వచ్ఛందంగా తరలించేందుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం రూ.4.07 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా పశువుల దాణా, నిత్యావసర సరుకులు, మహిళలకు ప్రత్యేక కిట్లను అందించనుంది. వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని 10 గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల వద్ద ఉన్న పశువులకు 30 రోజుల పాటు దాణా అందించనున్నారు. మొత్తం 4,933 పశువులకు దాణా అందించేం దుకు రూ.65.8 లక్షలు కేటాయించారు. ఇందుకోసం మొత్తం 295.98 మెట్రిక్ టన్నుల దాణా అవసరమని అధికారులు అంచనా వేశారు. నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించేందుకు ప్రభుత్వం రూ.2.81 కోట్లు కేటాయించింది. మొత్తం 10,000 మందికి నిత్యావసర సరుకుల కిట్లను అందించనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ.2,818గా నిర్ణయించారు. ఈ కిట్‌లో 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో చక్కెర, లీటర్ వంటనూనె, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళాదుంపలు ఉంటాయి. నిర్వాసితులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించే సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా కిట్లను అందించనున్నారు. మొత్తం 6,000 కిట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కిట్ విలువ రూ.1,000గా ఉంటుంది. ఇందులో చీర, గాజులు, పసుపు, కుంకుమ ఉంటాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ.60 లక్షలు కేటాయించింది. పశువుల దాణా, నిత్యావసర సరుకుల కిట్లు, మహిళలకు ప్రత్యేక కిట్ల కోసం కలిపి ప్రభుత్వం మొత్తం రూ.4.068 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలను వారి పునరావాస కాలనీలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా తరలించేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే నిర్వాసితులకు పరిహారం కింద ప్రభుత్వం రూ.768 కోట్లు అందించినట్లు అధికారులు తెలిపారు.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసర మైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షి తంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

# నేనే నమ్మకద్రోహినే అయితే జైలులో ఎలా ఉంటా..?

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకునేవాడిని. సీబీఐ, ఈడీ ఛార్జిషీట్లలో నా పేరు లేకుండా చేసుకునేవాడిని. నమ్మకస్తుణ్ని అనే కారణంతో ప్రతి ఛార్జిషీట్‌లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నా పేరు చేర్చింది. జగన్ 16 నెలలు జైల్లో ఉంటే నన్ను 15 నెలలు కారాగారంలో ఉంచారు. నాకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లోనూ ఏ-5గా చేర్చారు. కాకినాడ సీపోర్టు కేసులో ఏ2గా చేర్చారు. సకల శాఖల మంత్రి పేరు మాత్రం ఇంతవరకు ఏ ఛార్జిషీట్‌లోనూ లేదు. ఏ కేసులూ లేకుండా ఎలానో కోటరీ నాయకుడికి తెలిసినంత నాకు తెలియదు. పార్టీ మారేందుకు సిద్ధమైన ఉత్తరాంధ్ర నేతతో కలిసి కోటరీ నాయకుడు కుట్ర పన్నారు. నాపై అసత్యాలు చెప్పి ఉత్తరాంధ్ర బాధ్యతల నుంచి తప్పించారు. జగన్ మెప్పు కోసమే నాస్తికుడిగా చెప్పుకొన్న ఆయన వైకాపాకే కాదు.. రాష్ట్రానికే నమ్మకద్రోహి. నా ఆత్మగౌరవానికి 2020 నుంచి భంగం కలిగించిందెవరు? 2019 ఎన్నికల విజయం తర్వాత సజ్జల ప్రమేయం ఎలా శృతిమించింది? జగన్‌ను ఎవరూ కలవకుండా గోడ కట్టింది సజ్జల కాదా? అని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

# వక్ఫ్ సంస్థల పురోగతిపై చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. అలాగే, వివిధ విభాగాల పనితీరు, సమస్యలు, సవాళ్లు, పెండింగ్ అంశాలపై సంబంధిత విభాగాధి పతులతో చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను సూచించారు.వక్ఫ్ ఆస్తుల క్షేత్రస్థాయి సమాచార సేకరణ, రికార్డుల ధృవీకరణ, డిజిటలైజేషన్ కోసం రూపొందించిన "ప్రాజెక్ట్ అమానహ్" పై చైర్మన్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతి వక్ఫ్ ఆస్తికి ప్రత్యేక ఐడీ కేటాయించి, ఆస్తి వివరాలు, భౌతిక స్థితి, ఫోటోలు, ఆక్రమణలు, న్యాయపరమైన అంశాలు, రికార్డుల వ్యత్యాసాలు తదితర సమాచారాన్ని ఆధారాలతో సేకరించి, ధృవీకరించిన డిజిటల్ రికార్డుగా రూపొందించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ముందు 7 రోజుల పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించనున్నారు. ఇందులో ఫీల్డ్ డేటా సేకరణ, ఫారమ్ వినియోగం, డేటా నాణ్యత, రిస్క్ గుర్తింపు, యాక్షన్ ట్రాకింగ్, జిల్లా స్థాయి డ్యాష్‌బోర్డ్ వంటి అంశాలను పరీక్షించి, అవసరమైన సవరణలు చేసిన అనంతరం ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నారు. అప్పగించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని చైర్మన్ సిబ్బందికి సూచించారు. ప్రతి విభాగం సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ యాఖూబ్ ఖాజీ, డీఈఈ అబ్దుల్ ఖాదర్, ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు, సెక్షన్ హెడ్‌లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్సవం(గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి) తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియ జేశారు. రాబోయే 50 ఏళ్లకు సరిపడా అత్యుత్తమ క్రీడా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని 3 జోన్లుగా(వైజాగ్, అమరావతి, తిరుపతి) విభజన చేసినట్లు తెలిపారు. క్రీడా పరికరాల తయారీ కోసం నెల్లూరు పరిసరాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తిరుపతిలో కేటాయించిన స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆడిటోరియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు పాఠశాలల గ్రౌండ్లను సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రతిభను వెలికితీసేలా కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నదని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిం చారు. ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నేడు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చని అంచ నా వేశారు. బంగాళాఖాతంలో సంభవిస్తున్న వాతావరణ మార్పుల కారణంగా వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, సెప్టెంబర్ 2 వరకు ఉత్తరాంధ్రతోపాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో సైతం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రానున్న 24 గంటల్లో హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అప్పుడప్పుడు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొన్నది. వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికా రులు హెచ్చరించారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వాతావరణ హెచ్చరికలకు అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టాలని కోరారు. వర్షం కురుస్తున్న సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# దేశ భాషలందు తెలుగు లెస్స

**ఆత్మకూరు ఉత్తేజిత**

కురుకుంద జడ్పీ హైస్కూల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం. ఆత్మకూరు(అగస్టు-29):- దేశభాషలందు తెలుగు లెస్స అని కురుకుంద ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు ఆత్మకూరు మండలంలోని, కురుకుంద ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం జగదీశ్వరి మాట్లాడుతూ తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు చరిత్రకారుడు సంఘసంస్కర్త హేతువాది ఉపాధ్యాయుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 163 వ జన్మదినోత్సవాన్ని మరియు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారములోని భాషలో ఉన్న అందాన్ని విలువను తెలియజేప్పిన మహనీయుడని, ఆంధ్రదేశంలో వ్యవహారిక భాష ఉద్యమానికి మూల పురుషుడు బహు భాషా కోవిదుడు సంఘసంస్కర్త





హేతువాది శిష్ట జన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింప చేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు అని అన్నారు. గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యవహారిక భాషలో సాగి అందరికీ అందుబాటులోనికి వచ్చిందని ఆమె అన్నారు. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మక శక్తి ప్రతి ఒక్కరికి వీలైందని, గిడుగు రామమూర్తి పంతులు జన్మ దినోత్సవం ఆగస్టు-29 తెలుగు భాషా దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామనీ అన్నారు. తెలుగు భాష తేనే కన్నా తీయనిది, వెన్నకన్నా కమ్మనిది, చందమామ కన్నా చల్లనిది అని,

తెలుగు నేర్చుకుందాం మన భవిత మార్చుకుందాం, మాతృభాష నేర్చుకో అనుబంధం పెంచుకో, తెలుగు జాతి మనది తెలుగు భాష మనది, తెలుగు నేలపైన తెలుగు వికసించాలి,మాతృభాష తెలుగు మన బ్రతుకంతా వెలుగు,నేర్చుకుందాం నేర్చుకుందాం తెలుగు భాషను నేర్చుకుందాం అని ఆమె అన్నారు. పి.డి-మురళి నాయక్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వ్యాసరచన, పద్య పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్ నాయక్, మురళీ నాయక్, రవి, రవి ప్రకాష్, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతివృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి ఆత్మకూరు ఆర్డీవోకు వినతిపత్రం

**ఆత్మకూరు ఉత్తేజిత**

ఆత్మకూరు: చేతివృత్తిదారుల సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేతివృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద నాయకులు వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేతం వెంకటరెడ్డి యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చేతివృత్తిదారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. చేతివృత్తిదారులకు తక్షణమే ప్రభుత్వ ప్రోత్సాహం అందించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.రజకులు, నాయీ బ్రాహ్మణులు, గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని, చేతివృత్తిదారుల సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో చేతివృత్తిదారుల సమైక్య నాయకులు సురేష్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: అమరావతి ఛాంపియన్‌షిప్ ముగింపు సభలో ప్రముఖుల వెల్లడి...

**ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ,మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు, కొల్లు రవీంద్ర..విశిష్ట అతిథిగా పాల్గొన్న తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి.హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,కలెక్టర్, ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే,కార్పొరేషన్ల ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు..,మేజర్ ధ్యాన్‌చంద్ స్పూర్తితోనే 'అమరావతి ఛాంపియన్ షిప్' నిర్వహణ...**

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత ఆగష్టు 29.**



సీఎం చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ దూరదృష్టి, క్రీడా ప్రోత్సాహం పై ప్రశంసల జల్లు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన,సూచనల మేరకే ఈ క్రీడలకు 'అమరావతి'గా నామకరణం.ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు.హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి (జాతీయ క్రీడా దినోత్సవం) సందర్భంగా ఘనంగా ముగిసిన క్రీడా పోటీలు.విజేతలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాల అందజేత.రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని విస్తృతం చేస్తూ, యువతలోని ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'అమరావతి ఛాంపియన్‌షిప్' క్రీడా పోటీలు అత్యంత వైభవంగా ముగిశాయి.ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి తరలివచ్చిన వందలాది మంది క్రీడాకారుల ఉత్సాహం, హోరాహోరీ పోరు మధ్య ఈ వేడుకలు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ ముగింపు సభకు ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు , రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా,తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డా. దివాకర్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ముందుగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన 'అమరావతి' పేరును ఈ క్రీడా పోటీలకు పెట్టడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆలోచన, సూచనలు ఉన్నాయని మంత్రులు వివరించారు. అమరావతి బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతోనే ఈ టోర్నమెంట్‌కు ఆ పేరు నిర్ణయించారని తెలిపారు.వివిధ క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు, జట్లకు అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడాకారులు చూపిన ప్రతిభ, క్రమశిక్షణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ,శాప్ ఎండీ, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, కూటమి ముఖ్య నాయకులు, కోచ్‌లు, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో మాజీ ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు మరియు స్టార్ కృష్ణ!.

**రేణిగుంట ఉట్టేజిత ఆగష్టు 29.**



అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు మరియు అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ కుటుంబ సభ్యులు దర్శించుకొని మ్రొక్కులు చెల్లించుకొన్నారు.అంతకు మునుపు శ్రీవారి కళ్యాణోత్సవంలో పాల్గొని శ్రీవారి కళ్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ చల్లగా, సుఖ సంతోషాలతో బ్రతకాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఆయన సతీమణి, కుమారుడు ప్రవీణ్, కోడలు కృష్ణవేణి ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి: ఎమ్మెల్యే శ్రీధర్



**చిట్వేలి ఉత్తేజిత ఆగస్టు 29**

: రైల్వే కోడూరు నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ అధిష్టానం సూచనలు, ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు కోరారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్దేశించిన ప్రణాళికను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామం, మండలంలో పార్టీ బలాబలాలను అంచనా వేసుకుని, స్థానిక సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. సెప్టెంబర్ 2న జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో జనసేన యువజన విభాగాన్ని ప్రారంభించనున్నట్లు పార్టీ అధిష్టానం ప్రకటించిందని తెలిపారు. యువత, మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ పార్టీ నాయకత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, జనసేన పార్టీ బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో చాటేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కోరారు. పార్టీ అధిష్టానం ఏ బాధ్యత అప్పగించినా క్రమశిక్షణతో, సమష్టిగా పనిచేసి విజయానికి కృషి చేయాలని ఆయన నాయకులు, జనసైనికులకు సూచించారు.

# సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన రేణిగుంట పోలీసులు...

**కోపంతో ఇల్లు వదిలిన 5వ తరగతి విద్యార్థి... "పిల్లలతో ఓపికగా ఉండండి, తొందరపాటు వద్దని తల్లిదండ్రులకు రేణిగుంట సీఐ జయచంద్ర సూచన"..**

**రేణిగుంట ఉత్తేజిత ఆగష్టు 29.**




సరిగ్గా చదవడం లేదని తల్లిదండ్రులు మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇల్లు వదిలి వచ్చిన జీవకోనకు చెందిన 5వ తరగతి బాలుడు ధనుష్ (10)ని రేణిగుంట పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. మంగళం రోడ్డులో ఒంటరిగా వెళ్తున్న బాలుడిని గమనించి వెంటనే పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్ రామచంద్ర చొరవను, సీఐ జయచంద్ర ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది వేగవంతమైన స్పందనను తల్లిదండ్రులు కొనియాడుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

?ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ... నేటి కాలంలో పిల్లల మనస్తత్వం చాలా సున్నితంగా ఉంటోందని, చిన్న విషయాలకే వారు తీవ్రంగా ప్రతిస్పందిస్తారని తెలిపారు. కోపంలో మందలిస్తే పిల్లలు తీవ్ర భావోద్వేగానికి గురై ఇల్లు వదిలి వెళ్లడం వంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అందుకే పిల్లలు తప్పులు చేసినప్పుడు కోపపడకుండా, వారిని అర్థం చేసుకుని ప్రేమతో, ఓపికతో పద్ధతి మార్చుకునేలా వివరించాలని సూచించారు. అలాగే రోడ్డుపై ఒంటరిగా కనిపించే పిల్లలను గమనించి ఆటో డ్రైవర్ రామచంద్రలా బాధ్యతాయుతంగా స్పందిస్తే ఎన్నో ప్రమాదాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 ముగింపు వేడుకలు..

## క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు..

**తిరుపతి ఉట్టేజిత (ఆగస్టు 29):**




క్రీడలను విద్యతో అనుసంధానిస్తూ, క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా స్పోర్ట్స్ కోటాను సమర్థవంతంగా అమలు చేయాలని ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం స్థానిక ఎస్.వి. యూనివర్సిటీ ఆడిటోరియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జరిగిన అమరావతి ఛాంపియన్ షిప్ 2026 ముగింపు వేడుకల్లో స్పీకర్‌తో పాటు మంత్రులు ఎం. రాం ప్రసాద్, కొల్లు రవీంద్ర, కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ూాూూూా చైర్మన్ రవి నాయుడు పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రన్నింగ్ ట్రాక్‌లు, క్రీడా సౌకర్యాలు కల్పించాలన్నారు. మంత్రి రాం ప్రసాద్ మాట్లాడుతూ అమరావతిలో 500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, నెల్లూరులో క్రీడా పరికరాల తయారీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రతిభను వెలికితీసేలా అమరావతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీలు తెస్తామన్నారు. మన యువతకు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే సత్తా ఉందని కలెక్టర్ పేర్కొనగా, పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో 2.07 లక్షల మంది పాల్గొనగా, ఫైనల్స్‌కు చేరిన వారిలో 80% మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని శాప్ ఛైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణలో నాణ్యమైన ఔషధాల పాత్ర ఎంతో కీలకం: తుడా ఛైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి.

**ఘనంగా 'మన ఆరోగ్య ఫార్మసీ' నూతన శాఖ ప్రారంభోత్సవం రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన తుడా ఛైర్మన్**

**తిరుపతి ఉట్టేజిత ఆగష్టు 29.**



ప్రజారోగ్య పరిరక్షణలో నాణ్యమైన మందులు, విశ్వసనీయమైన వైద్య సేవలు అత్యంత కీలకమని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు.తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మన ఆరోగ్య ఫార్మసీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి లాంఛనంగా ప్రారంభించారు.ఆధునిక సౌకర్యాలు, నిపుణులైన ఫార్మసిస్టులతో 'మన ఆరోగ్య ఫార్మసీ' ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.సేవా భావంతో కూడిన నాణ్యమైన వైద్య సేవల ద్వారా ప్రజల నమ్మకాన్ని చూరగొనాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ నిర్వాహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# దీక్ష జూనియర్ కాలేజీపై కఠిన చర్యలు తీసుకోవాలి

## RIO షోకాజ్ నోటీసులను బేఖాతరు చేస్తున్న యాజమాన్యాన్ని వెంటనే విచారించాలి: బహుజన సేన సమితి

**ఎమ్మిగనూరు ఉత్తేజిత న్యూస్ :-**







ఎమ్మిగనూరు పట్టణంలోని దీక్ష జూనియర్ కాలేజీ యాజమాన్యంపై వచ్చిన విద్యార్థి సమస్యలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం నాగేంద్ర డిమాండ్ చేశారు.విద్యార్థికి ఒరిజినల్ ౹జ ఇవ్వకుండా ఫీజులు, బుక్స్ ఫీజు చెల్లించాలని యాజమాన్యం ఒత్తిడి చేస్తోందని ఆరోపిస్తూ బాధిత విద్యార్థి తరఫున ఇప్పటికే కర్నూలు రీజినల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ (RIO) కు ఫిర్యాదు చేసి అర్జీ సమర్పించినట్లు తెలిపారు.ఈ అంశంపై RIO కార్యాలయం నుంచి షోకాజ్ నోటీసులు జారీ అయినప్పటికీ, కాలేజీ యాజమాన్యం వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని గడ్డం నాగేంద్ర ఆరోపించారు. అధికారుల నోటీసులను సైతం లెక్కచేయకుండా తమ ఇష్టానుసారం వ్యవహరించడం విద్యాశాఖ అధికారుల పట్ల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని అన్నారుఅలాగే కాలేజీలో విద్యార్థుల నుంచి ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకోవడం, జాయినింగ్ పత్రాలపై సంతకాలు చేయించడం, ఫీజుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి ఆరోపణలపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేయాలని కోరారు.ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు ఉండాల్సిన గుర్తింపు, అర్హత కలిగిన అధ్యాపకులు, మౌలిక వసతులు, భవన ప్రమాణాలు తదితర అంశాలను కూడా విద్యాశాఖ అధికారులు తనిఖీ చేయాలని బహుజన సేన సమితి డిమాండ్ చేసింది."విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధంగా ఏ విద్యాసంస్థ వ్యవహరించినా బహుజన సేన సమితి చూస్తూ ఊరుకోదు. =×ూ షోకాజ్ నోటీసులపై వెంటనే చర్యలు తీసుకుని, ఆరోపణలు నిజమని తేలితే కాలేజీ గుర్తింపుపై చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే కాలేజీని సీజ్ చేయాలి" అని గడ్డం నాగేంద్ర అన్నారు.అధికారులు తక్షణమే స్పందించి బాధిత విద్యార్థికి న్యాయం చేయాలని, కాలేజీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




## ప్రతి ఇంటికి కూటమి సంక్షేమ ఫలాలు:- సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దీన్

**ఆత్మకూరు ఉత్తేజిత**

ఆత్మకూరు (ఆగస్టు-29):-శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న"రెండేళ్ల సుపరిపాలన - అభివృద్ధి, సంక్షేమం"అనే కార్యక్రమం సింగిల్ విండో చైర్మన్ ఏ.షహబుద్దీన్ ఆధ్వర్యంలో ఈరోజు ఆత్మకూరు మున్సిపాలిటీ లోని 8 వ వార్డు నందు టిడిపి నాయకులతో, కార్యకర్తలతో కలిసి నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దీన్ పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ ఈ రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి చేసిన అభివృద్ధి మరియు ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరి వెంట యూనిట్ ఇంచార్జ్ మోమిన్ షాకీర్, వార్డు అధ్యక్షులు విఎస్.మున్నా, బూతు ఇంచార్జ్ లు అన్వర్ భాష, మహబూబ్ బాషా, జలీల్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విఎస్ .ఖలీల్, ఇర్ఫాన్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్‌లో సవాల్‌గా సహాయక చర్యలు !


నేపాల్‌ను అతలాకుతలం చేసిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇప్పుడా చిన్న దేశం కోలుకోవడానికి సవత్సరాలు పట్టవచ్చు. ఊళ్లకు ఊళ్లు ధ్వంసం కావడంతో మళ్లీ పునర్నిర్మాణం అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం టూరిజం ప్రధాన వనరుగా ఉన్న నేపాల్ ఆర్థికంగా పెద్దగా బలపడడ్ దేశం కాదు. మౌళిక వసతులు అంతంత మాత్రమే. ఈ క్రమంలో తొలుతు బురద తొలగింపు, గల్లంతయిన వారి గుర్తింపు ప్రధాన సమస్యగా మారింది. వరదల కారణంగా మృతుల సంఖ్య 600 దాటగా, మరో 2,500 మందికి పైగా ఆచూకీ లేకుండా పోయారు. దీంతో సహాయక చర్యలకు మరో పెద్ద సమస్య ఎదురైంది. వరదల్లో మరణించిన వారి మృతదేహాలను భద్రపరిచేందుకు దేశంలోని మార్చురీల్లో సరిపడా స్థలం లేకపోవడంతో అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నారు. భారత్, చైనా మధ్య ఉన్న భూపరివేష్టిత దేశమైన నేపాల్‌లోని మార్చురీలన్నింటి కలిపి సామర్థ్యం సుమారు 350 మృతదేహాలు మాత్రమే. అయితే మృతుల సంఖ్య ఇప్పటికే 600 దాటడంతో ఆసుపత్రులు, మార్చురీలు మృతదేహాలను భద్రపరచడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వరదల తర్వాత కూడా 2,500 మందికి పైగా గల్లంతైనవారు ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులు వచ్చి తమ బంధువులను గుర్తించే వరకు మృతదేహాలను భద్రపరిచేందుకు ప్రభుత్వం తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. నేపాల్ పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సహాయక బృందాలు మృతదేహాలను వెలికితీసిన వెంటనే వాటి క్లోజ్‌అప్ ఫొటోలను తీస్తున్నారు. మృతదేహం స్పష్టంగా కనిపించకపోతే ముందుగా శుభ్రం చేసి, అనంతరం బాడీ బ్యాగ్‌కు ప్రత్యేక గుర్తింపు ట్యాగ్‌ను అమర్చుతున్నారు. ఆ తర్వాత వాటిని తాత్కాలిక భద్రపరిచే కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ తాత్కాలిక కేంద్రాల్లో ఉష్ణోగ్రతను సుమారు 0 డిగ్రీల వద్ద ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గల్లంతైన వారి బంధువులు సమాచారం కోసం వచ్చినప్పుడు, ఇప్పటివరకు వెలికితీసిన మృతదేహాల ఫొటోలను ఎా రి కి చూపిస్తున్నారు. కుటుంబ సభ్యులు తమ బంధువును గుర్తిస్తే, అవసరమైన అధికారిక పక్రియలను పూర్తి చేసిన అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగిస్తున్నారు. మృతదేహాల గుర్తింపులో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫింగర్ ప్రింట్, డిఎన్‌ఎ నమూనాల సేకరణ ముఖం ద్వారా గుర్తింపు సాధ్యం కాని మృతదేహాల విషయంలో పోలీసులు ఇప్పుడు వేలిముద్రలు, ఇతర నమూనాలను సేకరిస్తున్నారు. బంధువులు వెంటనే గుర్తించలేని పరిస్థితుల్లో కూడా భవిష్యత్తులో శాస్త్రీయ పద్ధతుల ద్వారా మృతదేహాల ను గుర్తించేందుకు ఈ నమూనాలు ఉపయోగ పడతాయి. బంధువులు లభించకపోయినా లేదా మృతదేహాన్ని గుర్తించలేకపోయినా వాటిని నిరవధికంగా నిల్వ ఉంచడం సాధ్యం కాదు. అందుకే ముందుగానే వేలిముద్రలు, డిఎన్‌ఎ నమూనాలు సేకరించి, మార్గదర్శకాల ప్రకారం స్థానిక అధికారుల సహకారంతో మృతదేహాలను ట్యాగ్‌లతో నిర్దేశిత ప్రదేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాల నిర్వహణ కోసం నేపాల్‌లో 2021 ప్రత్యేక చట్టం అమల్లో ఉన్నాయి. జిల్లా పోలీస్ చీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీలు గుర్తు తెలియని, బంధువులు ఎవరూ కలెయిమ్ చేయని మృతదేహాలను నిర్వహిస్తాయి. అయితే ప్రస్తుతం వరుసగా మృతదేహాలు వస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లా స్థాయి కమిటీలు కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాయి. వరదల్లో గల్లంతైన 2,500 మందికి పైగా వ్యక్తుల కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రస్తుతం అధికారికంగా మృతుల సంఖ్య 616కి చేరినట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని మృతదేహాలు వెలికితీయడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పరిస్థితి తీవ్రంగా మారడంతో నేపాల్ విదేశీ సహాయాన్ని స్వీకరించేందుకు అంగీకరించింది. ముఖ్యంగా భారత్, చైనాకు చెందిన సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలు స్థానిక అధికారులకు సహాయం చేసేందుకు అనుమతిస్తున్నారు. అంతర్జాతీయ సమాజం నుంచి వచ్చిన ఒత్తిడి, గల్లంతైన విదేశీ పౌరుల కుటుంబాల ఆందోళనల నేపథ్యంలో పరిమిత సంఖ్యలో నిపుణులను, సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలను నిర్దిష్ట ప్రాంతాల్లోకి అనుమతిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం తెలిపింది. భారీ వరదల కారణంగా ప్రాణనష్టం మాత్రమే కాకుండా, మృతదేహాల గుర్తింపు, భద్రపరచడం, కుటుంబ సభ్యులకు అప్పగించడం వంటి పక్రియలు కూడా అధికారులకు పెద్ద సవాలుగా మారాయి. 600కు పైగా మరణాలు, 2,500 మందికి పైగా గల్లంతు, మార్చురీల పరిమిత సామర్థ్యం నేపాల్‌లో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల గుర్తింపు, కుటుంబాల పునరేకీకరణ ఇప్పుడు అధికారులకు అత్యంత కీలకమైన పనిగా మారింది.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవం



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 29**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి వార్షికోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని గిడుగు వెంకట రామమూర్తి సేవలను, తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. తెలుగు భాషను పరిరక్షించడంతో పాటు భావితరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ రాజన్న , ప్రముఖ తెలుగు కవి ఆది , ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగముని , కర్నూలు ఇంజినీరింగ్ కళాశాలల చైర్మన్ డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి , డీఎస్పీ మహబూబ్ బాషా ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు కళాశాల సిబ్బంది విజయశేఖర్, శ్రీధర్ మూర్తి,పాల్గొని తెలుగు భాష పట్ల విద్యార్థుల్లో మరింత అవగాహన, అభిమానం పెంపొందించేలా ఉత్సాహంగా సాగింది.

## శ్లోక సీబీఎస్ఈ స్కూల్‌లో తెలుగు భాషా క్రీడా దినోత్సవ లు



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 29**

నందికొట్కూరు పట్టణంలోని స్థానిక శ్లోక సీబీఎస్ఈ స్కూల్ లో శనివారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని పాఠశాల ఘనంగా జరుపుకుంది.
ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి , డైరెక్టర్లు కవిత మరియు శ్రీదేవిలు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గిడుగు రామమూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమ విద్యతో పాటు విద్యార్థులు మన మాతృభాష అయిన తెలుగును, మన సంస్కృతిని మర్చిపోకూడదని పిలుపునిచ్చారు. అలాగే క్రీడలు పిల్లల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు ఆటపాటలు, భాషా నైపుణ్యాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో కలుపు మొక్కలు!



**తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటు కొత్తేమీ కాదు.. ఇవే మొదలు కాదు..ఇవే చివరికి కూడా కావు. అధికారం ఉంటే ఒక రకమైన కొట్లాట ఉంటుంది. లేకుంటే మరో రకమైన కొట్లాట ఉంటుంది. ఇవన్నీ కూడా ఆధిపత్యపోరులో భాగమే. ఒకరంటే ఒకరికి పడదు. ఒకరంటే ఒకరికి గిట్టదు. ప్రజల పేరు చెప్పి, పథకాల పేరు చెప్పి డంబాచారాలు ప్రచారం చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ఏ ఒక్కరు కూడా సమయం వెచ్చించి ప్రజా సమస్యలపై మాట్లాడరు.**

తాజా పరిణామాలను పరిశీలిస్తే...రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోవడం లేదన్నది ముమ్మాటికి నిజం. రేవంత్ టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అన్నదే వారు చూసారు తప్ప కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని వచ్చారన్న నిజాన్ని పట్టించుకోరు. అందుకే అడపాదడపా వారు నోరు పారేసుకుంటారు. మేమున్నామని చెప్పుకునే ప్రయత్నం చేస్తుంటారు. మంత్రిగా కొండా సురేఖ పెద్దగా పొడించిందేమీ లేదు. దేవాదాయశాఖలో ఎన్ని గుళ్లుల ఉన్నాయో, ఎంతమంది పూజారులు ఉన్నారో, ఎలాంటి పూజాదిక వ్యవస్థ మనదగ్గర ఉందో ఆమెకు తెలియదు. బ్రోచర్లు విడుదల చేయడం, బోనాలెత్తడం తప్ప ఈ మూడేళ్లలో ఆమె చేసింది శూన్యం. దేవాలయాలు కునారిల్లుతున్నాయి. ధూపదీప నైవేద్యాలు అందడం లేదు. అన్యాక్రాంతం అయిన భూముల్లో ఇంచు భూమి కూడా ఆమె వెనక్కి తీసుకోలేదు. గ్రామాల్లో దేవాలయాల భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి, కొందరు ఏకంగా పట్టాలు చేసుకున్నారు. ఉమ్మడి వరగంల్ జిల్లాలోనే ఇలా వందలాది ఎకరాలు ఉంటాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట చెన్నకేశవస్వామి దేవాలయ భూములు కౌలు చేస్తున్నవారే పట్టాలు చేయించుకున్నారు. జీడికల్ భూములు, కొండాపూరం భూములు, ఇలా చెప్పుకుంటూ పోతే ఊరికో చరిత్ర ఉంది. ఆమె ఏనాడూ ఈ భూముల గురించి మాట్లాడడం లేదు. అటవీ శాఖ మంత్రిగా అసలు ఒక్క మొక్కయినా నాటి పెంచారా అన్న అనుమానం కలుగుతుంది. ఎపిలో పవన్ కళ్యాణ్ సామాజిక వనాల పెంపునకు పాల్పడుతుంటే ఇక్కడ కనీసం వరమహోత్సవాలు లేవు. ఉన్నా మొక్కుబడిగా సాగుతున్నాయి.

ఇవన్నీ వదిలేసి కూతురుతో సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయించి, తనకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడడం వారికే చెల్లింది. నిజానికి ఆమె దేవాలయాలను పట్టించుకుని, అడవులను పట్టించుకుని ఉంటే జనం ఆమె అంటే అభిమానం చూపేవారు. కానీ కూతరు రాజకీయం ముఖ్యం. రాజకీయాలు తప్ప ప్రజల సేవ ముఖ్యం కాదు. ఇక చిన్నరెడ్డి కూడా అంతే. ప్రణాళికి సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. ప్రజావాణిలో వచ్చిన అనేక ముఖ్యమైన నమస్యలు ఏమిటో వాటిని ఎలా పిరష్కరించారో చెప్పలేరు. రాజగోపాల రెడ్డికి మంత్రి పదవి కావాలి. ఆయన జీవిత ధ్యేయం అదే. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌లో డ్రామాలు నడుస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ దశదిశా లేకుండా వ్యవహరించింది. కెసిఆర్‌ను నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు. అందుకే అధికారం లోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు పట్టింది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీని చూసి ఓటేయలేదు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావుల అవినీతి కార్యక్రమాలతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. ఈ విషయం కాంగ్రెస్‌కు అర్థం కావడం లేదు. నిజానికి కాంగ్రెస్‌లో బలమైన నేతగా ఎదిగిన అవకాశం ఉమ్మడి ఎపిలో ఒక్క రాజశేఖర్ రెడ్డికే సొంతం. ముఖ్యమంత్రిగా దాదాపు మూడేళ్లు పూర్తిచేసుకోబోతున్న రేవంత్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఎదగలేక పోయారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ సంస్కృతిలో భాగమని ఊరుకోక తప్పదు. ఎందుకంటే కొండాసురేఖ,చిన్నారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం కాంగ్రెస్ నేతలు చేయరు.

నిజంగానే వీరిద్దరిని పీకి అవతల పడేస్తే కాంగ్రెస్‌లో చురుకు పుడుతుంది. కాంగ్రెస్ బలం పెరుగుతుంది. జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పార్టీని వీడితే ఏమయ్యింది. వీరు పోయినా ఏమీ కాదు. రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ కొంత మంది కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడింది. బిఆర్ఎస్‌ను మించి పాలన సాగిస్తారని అనుకుంటే మంత్రులంతా పర్సంటేజీల ఖాతాలు తెరిచారు. గ్రామస్థాయిలో అవినీతి మరింత పెరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టడం భరిస్తూ పోతే వీరి జాబితా పెరగడమే తప్ప తగ్గదని గురించాలి. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కిక్కురుమనకుండా పనిచేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాత్రం తలలు ఎగరేస్తున్నారు. ఈ ఇద్దరు నేతు ఏ పార్టీలోకైనా వెళ్లి రాగలరని ఇప్పటికే రుజువయ్యింది. బిఆర్ఎస్ పాలనను నిలదీస్తూ...ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్న నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తొలగించడం రేవంత్‌రెడ్డికి కలిసొచ్చింది. కేసీఆర్ పోకడల పట్ల విముఖంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్‌రెడ్డిని ఎంచుకున్నారే తప్ప కాంగ్రెస్‌పైనో లేదా రాహుల్‌పైనో ప్రేమతో కాదు. కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం ఎవరన్న ప్రశ్న ఉదయించినప్పుడు, తాను ఉన్నానన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించడంతోనే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. అధికారం దక్కాక ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో మంత్రులదీ పెద్ద పాత్రే ఉంది. అయితే పాత కాంగ్రెస్ సంస్కృతిని మరవకపోవడంతో పార్టీలో క్రమశిక్షణ కట్టుతప్పింది. వీరివల్ల ఎన్నుకున్న ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఉపయోగం లేదన్న ప్రచారం బాగా వ్యాప్తి చెందుతున్న వేళ కొండా సురేఖ లాంటి వారి చర్యలు కాంగ్రెస్‌కు బలహీనతే తప్ప బలం కాదు. వీరిని వదిలించుకుంటే తప్ప మేలు జరగదు. కాంగ్రెస్ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# గనులశాఖలో అవినీతి మేట

- లెక్కకు మిక్కిలిగా జయరాజ్ ఆస్తులు
- రిమాండ్‌కు ఆదేశించిన ఏసీబీ కోర్టు
- 14 రోజుల రిమాండ్‌కు వరంగల్ జైలుకు తరలింపు

**వరంగల్, ఆగస్ట్ 28 :** ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్‌ను అవినీతి నిరోధక శాఖ అరెస్ట్ చేసింది. కోర్టులో హాజరు పర్చగా ఆదేశాలతో వరంగల్ జైలుకు తరలించారు. జయరాజ్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ నిర్ధారణకు రావడంతో.. ఆయనను అరెస్ట్ చేసి వరంగల్‌కు తరలించారు. అనంతరం జయరాజ్‌ను వరంగల్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసును పరిశీలించిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఏసీబీ అధికారులు జయరాజ్‌ను వరంగల్ జైలుకు తరలించారు. ప్రస్తుతం వరంగల్ జిల్లా గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జయరాజ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో దాడులు చేపట్టినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. జయరాజ్ అవినీతికి పాల్పడుతున్నారంటూ గతంలోనే గనుల శాఖ అధికారులు హెచ్చరించారు కూడా. ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ తీరులో మార్పు రాలేదని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో జయరాజ్ భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీకి సమాచారం అందడంతో దర్యాప్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, వరంగల్‌తో పాటు మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. బోడుప్పల్‌లోని జయరాజ్ నివాసంతో పాటు ఆయన స్నేహితులు, బంధువుల ఇళ్లలోనూ తనిఖీలు చేపట్టారు. సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఏసీబీ లెక్కల ప్రకారం జయరాజ్‌కు సంబంధించిన సుమారు రూ.65 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. బోడుప్పల్‌లో రెండంతస్తుల భవనం, తూప్రాన్, తుంగతుర్తి, సూర్యాపేటలో ఒక్కో ఎ÷-లాట్, కీసరలో రెండు ఇంటి స్థలాలు, 3.21 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. కేపీహెచ్‌బీలో విలువైన మరో ఎ÷-లాట్‌ను కూడా అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అలాగే సుమారు రూ.20 లక్షల విలువైన ఎల్ఐసీ బాండ్లు, రూ.20 లక్షలకు పైగా పోస్టాఫీస్ సేవింగ్స్, మూడు బ్యాంకు ఖాతాల్లో రూ.71 లక్షల నగదు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వీటితో పాటు సుమారు రూ.40 లక్షల విలువైన మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, 629 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక జయరాజ్ తన ఇంటి డ్రైవర్ బ్యాంకు ఖాతా నుంచి తన కుమార్తె ఖాతాలోకి రూ.24 లక్షలు బదిలీ చేయించినట్లు కూడా ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ లావాదేవీలపై కూడా అధికారులు విచారణ చేపట్టారు. సోదాల్లో బయటపడిన ఆస్తులు, నగదు, బంగారం, బ్యాంకు లావాదేవీల ఆధారంగా జయరాజ్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ నిర్ధారణకు రావడంతో.. ఆయనను అరెస్ట్ చేసి వరంగల్‌కు తరలించారు. అనంతరం జయరాజ్‌ను వరంగల్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసును పరిశీలించిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఏసీబీ అధికారులు జయరాజ్‌ను వరంగల్ జైలుకు తరలించారు.

## నార్సింగ్‌లో హిట్ అండ్ రన్

**ప్రమాదంలో డెలివీర బాయ్ అక్కడిక్కడే మృతి**

**హైదరాబాద్, ఆగస్ట్ 28 :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నార్సింగిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నార్సింగి ప్రధాన రహదారిపై చోటుచేసుకున్న హిట్ అండ్ రన్ ప్రమాదంలో ఒక డెలివరీ బాయ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వేగంగా వచ్చిన ఒక గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడమే కాకుండా, వాహనాన్ని ఆపకుండా అక్కడి నుంచి పరారైంది. హైదరాబాద్ గోల్కొండ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ సమద్ అనే యువకుడు 'ఫస్ట్ క్లబ్' సంస్థలో డెలివరీ బాయ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల నిర్వహణలో భాగంగా నార్సింగి నుండి గండిపేట వైపు ఆర్డర్ డెలివరీ తీసుకొని బైక్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మితిమీరిన వేగంతో వెనుక నుండి వచ్చిన అపరిచిత వాహనం సమద్ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఆ దెబ్బకు బైక్ అదుపుతప్పి ఫుట్‌పాత్‌పై పడటంతో సమద్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు తక్షణమే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని, డ్రైవర్‌ను గుర్తించేందుకు రహదారిపై ఉన్న సిసిటీవీ ఫుటేజ్‌ను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని అధికారులు తెలిపారు.

### నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు

# పనితీరుకు ప్రామాణికం

- విజన్ ప్లాన్ పై ప్రజా ప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- ప్రజల భాగస్వామ్యం తోనే మెరుగైన ఫలితాలు
- నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి, ఆగస్టు 28 :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజక వర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీలు, ఎమ్మెల్యేలు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్స్ తో సీఎం మాట్లాడారు. నియోజక వర్గాల వారీగా విజన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయడం దేశంలోనే ప్రథమంగా ఏపీలోనే అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి జాతీయ స్థాయిలో మంచి పేరు వచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో నియోజకవర్గాల విజన్ ను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారుతున్నాయని, ఈ ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించేందుకే సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై విద్యా భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్ ప్లాన్‌ను వర్తింపజేస్తూ సమస్యలకు తగిన పరిష్కారాలు చూపాలని కోరారు. పరిపాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ సమర్థవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు.



## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పురోగతి

**ఏలూరు, ఆగస్టు 28 :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశమందిరంలో శుక్రవారం ఆర్వోలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీప్రతినిధులతో, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వితో కలసి జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు లోతేటి శివశంకర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 పురోగతి, చేపడుతున్న చొరవపై ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని, ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగంకు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఎన్నికలు పక్రియను విజయవంతం చెయ్యుటకు సంసిద్ధులుగా ఉండాలని, శివశంకర్ కోరారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను, క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను తెలియజేశారు. శివశంకర్ మాట్లాడుతూ ఏలూరు క్షేత్రస్థాయిలో పోలింగు స్టేషన్లు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026 పురోగతి, బియల్వో లు పనితీరును అధ్యయనం చేశామని, నాకు సంతృప్తి కలిగిందని అన్నారు. ఎటువంటి లోపాలు లేని ఓటరు జాబితా నిరంతరాయంగా మార్పులు, చేర్పులు చేస్తూ, అనర్హులను తొలగిస్తూ, అర్హులను జతచేస్తూ స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చెయ్యాలని అన్నారు. స్వచ్ఛమైన విధులు, సమష్టి కృషితో దోషరహిత ఓటర్ల జాబితాను సిద్ధం చెయ్యుటలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీప్రతినిధులు సహకారాన్ని అందించాలని అన్నారు. అభ్యంతరాలు గడువు ఈ నెల 30వ తేదీ వరకు ఉందని, రెండు రోజుల్లోగా వివిధ రాజకీయ పార్టీప్రతినిధులు తెలియజేయవచ్చునని అన్నారు. అక్టోబరు 03న ఓటర్ల తుది జాబితా ప్రచురణే లక్ష్యంగా జిల్లాయంత్రాంగం నుండి బియల్వో వరకు మనస్సు పెట్టి పనిచెయ్యాలని స్పష్టం చేశారు.

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు చేయూత

- విదేశీ విద్యకోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సాయం
- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరణ

**హైదరాబాద్,ఆగస్ట్28 :** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ విడతలో మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. ఇందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దరఖాస్తులను తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకం ద్వారా విదేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యా కోర్సులను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థులకు అవకాశం లభిస్తుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలి. దరఖాస్తుదారుల వయస్సు 35 సంవత్సరాల్లోపు ఉండాలి.విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. జిఆర్ఇ, జిమాట్ స్కోర్‌తో పాటు టోఫెల్ తదితర పరీక్షల్లో అవసరమైన స్కోర్ సాధించి ఉండాలి. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యం ఉన్న బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి మంచి అవకాశాన్ని అందిస్తోంది.



## రక్షణ రంగంలో మరో ముందడుగు

**అమెరికాతో రక్షణ శాఖ జావెలిన్ కొనుగోళ్లు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 28 :** భారత్ – అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ పక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ ఫర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.

## చెట్టుకు రాఖీ కట్టిన పర్యావరణ ప్రేమికుడు

**నల్గొండ,ఆగస్ట్28 :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారు. అయితే ఈ పండుగ వేళ ఓ పర్యావరణ ప్రేమికుడు మాత్రం వినూత్నంగా ఆలోచించి.. పర్యావరణంపై తన ప్రేమను వ్యక్తం చేశాడు. గతంలో తాను నాటిన రావి చెట్టు మహావృక్షంగా ఎదగడంతో.. అతడి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. రాఖీ పండగ సందర్భంగా ఆ చెట్టుకు ఆవు పిడకతో చేసిన రాఖీని కట్టి తన ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నాడు. అతడి పేరు సురేష్ గుప్తా. అతడి స్వస్థలం నల్గొండ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్లు మనకు ప్రాణవాయువును అందిస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని పేర్కొన్నారు. వాటిని సొంత కుటుంబ సభ్యుల్లా భావించి సంరక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. చెట్టుకు రాఖీ కట్టి దానిని సంరక్షణకు ప్రతిజ్ఞ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే సందేశాన్ని ఇచ్చినట్లు సురేష్ గుప్తా వెల్లడించారు

## ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్

**విశాఖ కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్**

**అమరావతి, ఆగస్ట్ 28 :** ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించనుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో పాటు ఎఐ ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్‌స్టార్మ్, సింగ్‌టెల్ భాగస్వామ్యంతో సుమారు 3,600 కిలోమీటర్ల పొడవైన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్- లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. మచిలీపట్నం- హైదరాబాద్ -ముంబై, చెన్నై-హైదరాబాద్-ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖపట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా-ఇండియా కనెక్ట్' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్-హంగ్రీ ఎఐ మోడల్స్ కంటే ఇన్ఫరెన్సింగ్, క్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ ఫెసిలిటీలో పునరుత్పాదక విద్యుత్, ఎయిర్ కూలింగ్ టెక్నాలజీలను గూగుల్ ఉపయోగించుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న రాజకీయ అశాంతి నేపథ్యంలో సురక్షిత డిజిటల్ కారిడార్‌గా భారత తూర్పు తీరం రూపుదిద్దుకోనుంది.

# ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ప్రజల్లో బాధ
- రేషన్ కార్డులపై మోడీ ఫోటో ఎందుకు వేయరు
- సిఎస్ సంజయ్ జాజుతో పలు అంశాలపై చర్చించిన ఈటెల



**హైదరాబాద్, ఆగస్ట్ 28 :** తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లుగా తయారయ్యిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్‌ను కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అంతకు మించి అన్నట్లుగా అవినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా తయారయ్యింని ఈటల రాజేందర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఐదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ పోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఇచ్చేది కేంద్రమైతే మీ బొమ్మలెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు కావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తారని పేర్కొన్నారు. మోదీ దేశానికి ప్రధాని కాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. అసలు దేశ ప్రధాని మోదీని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేర్ చేయలేదన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు మంచిది కాదని.. అరిష్టమని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ నాయకులకు కేటాయించుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ విమర్శించారు. మీ తాత జాగీరు కాదు అలా చేయడానికి అంటూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రానికి ఎలాంటి వివక్షత లేదన్నారు. మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటే రూ.100 కోట్లు అధికంగా కేంద్రం ఇచ్చిందన్నారు. మెట్రో ఫేజ్ -1, ఫేజ్ -2 కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్ట పక్కల గ్రామాలను కూడా కలిపారని చెప్పారు. కానీ వాటిని పట్టించుకోవట్లేదని విమర్శించారని ఓవర్ బ్రిడ్జ (ఆర్‌ఓబీ), రైలు అండర్ బ్రిడ్జ (ఆర్‌యూబీ) సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నిర్మాణం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్రం సహకరిస్తుందని.. కానీ రూపాయి ఇవ్వక పోయినా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని కేంద్ర మంత్రి వివరించారని ఎంపీ ఈటల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అంశంపై తెలంగాణ సీఎస్‌ను కలిసి మాట్లాడానని రేవంత్ తెలిపారు. హైదరాబాద్‌లో అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీం పనులు వేగంగా చేయాలని సీఎస్‌ను కోరినట్లు ఎంపీ ఈటల వివరించారు. రైల్వే పెద్ద టెండర్లలో పాల్గొని నగదు తీసుకుంటున్నారని.. కానీ చిన్న చిన్న టెండరల్లో పాల్గొనట్లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీని వల్ల అభివృద్ధి కావడం లేదన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్లకు అమృత్ పథకంలో భాగంగా రూ.22 కోట్లు కేంద్రం ఇస్తుందని అన్నారు. అన్ని రైల్వేస్టేషన్లు ఫేస్ లిఫ్టింగ్ చేయడానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. మేడ్చల్, సికింద్రాబాద్ పరిధిలో గేట్ల వద్ద ఆర్‌వోబీ, ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోందని అన్నారు.

## హెల్మెట్ ధరించిండి.. భయ్యా

### రాఖీ కట్టి హితబోధ చేసిన పోలీసులు

**కామారెడ్డి, ఆగస్ట్ 28 :** హెల్మెట్లు లేని వాహనదారులకు ఎప్పుడూ చలాన్లు వేసే ట్రాఫిక్ పోలీసులు.. నేడు రక్షా బంధన్ సందర్భంగా ప్రేమతో రాఖీలు కట్టారు. కామారెడ్డి డీఎస్పీ ఆదేశాలతో పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో రాఖీ పూర్ణిమ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి బొట్టు పెట్టి, రాఖీ కట్టి.. హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు ట్రాఫిక్ పోలీసులు. హెల్మెట్ ధరించడం ప్రతి కుటుంబానికీ రక్ష అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాల బారినపడతారని హెచ్చరించారు. రక్షా బంధన్ నాడు రాఖీ ఎంత రక్షణ ఇస్తుందని విశ్వసిస్తామో.. హెల్మెట్ కూడా నిత్యం అంతే రక్షణను ఇస్తుందని పేర్కొన్నారు. పోలీసులు ఇలా ద్విచక్ర వాహనదారులను ఆపి ఆప్యాయంగా రాఖీ కట్టడం చూసి వాహనదారులు అవాక్కయ్యారు. ఈ రకమైన శైలిలో వినూత్నంగా అవగాహన కల్పించడంపై కొందరు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## నేపాల్ నుంచి 21మంది భారత్ చేరిక

### విదేశాంగశాఖ ప్రతినిధి జైస్వాల్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 28 :** నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 21 మంది భారతీయులు సురక్షితంగా దేశ రాజధాని ఢిల్లీ చేరుకున్నారని కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. వీరంతా వారి స్వస్థలం తమిళనాడు చేరుకున్నారని వివరించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. నేపాల్‌లోని త్రిశూలి హైడ్రో పవర్ ప్రాజెక్టులో పని చేస్తున్న 63 మంది భారతీయులను కూడా రక్షించారని తెలిపారు. అయితే నేపాల్ వరదలకు 320 మంది భారతీయులు, 100 మంది ఎన్నారైలు గల్లంతయ్యారని చెప్పారు. కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లి వీరంతా గల్లంతయ్యారని పేర్కొన్నారు. అయితే చైనా వైపు టిబెట్‌లో 400 మంది భారతీయులు సురక్షితంగా ఉన్నారని అన్నారు. వారందరితో భారత రాయబార కార్యాలయం సంబంధాలు కలిగి ఉందని తెలిపారు. త్వరలో వారందరూ భారత్‌కు తిరిగి వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పారు.

## బాలిక ఆరోగ్యంపై మంత్రి ఆరా

**హైదరాబాద్, ఆగస్ట్ 28 :** ఖమ్మం జిల్లాలో దారుణ ఘటనకు గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి, అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. బాలికకు మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి వారికి ధైర్యం చెప్పారు. బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.బాలిక ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. సంఘటన జరిగిన అనంతరం ఆ బాలిక ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటి నుంచి ఎప్పటికప్పుడు ఆ బాలిక ఆరోగ్యపరిస్థితిని పర్యవేక్షించడం తోపాటు కుటుంబ సభ్యుల బాగోగులను కూడా తెలుసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి


- నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానంపై ఆరా తీయాలి
- నేర నియంత్రణలో సాంకేతికతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి
- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం



**హైదరాబాద్, ఆగస్ట్ 28 :** నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికతను నేర నియంత్రణకు సాధనంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలు తగ్గాయని అన్నారు. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని వెల్లడించారు. ఆయా యూనిట్ల వారీగా నెలవారీ సమీక్షలు తప్పనిసరని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని మార్గనిర్దేశర చేశారు. ఇటీవల సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70 నుంచి 80 శాతంగా ఉన్న.. సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీయమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా హాజరయ్యారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7.15శాతం నేరాలు పెరిగాయని డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల కేసుల్లో 46.10శాతం వృద్ధి సాధించిందని అన్నారు. సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగాయని వివరించారు. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయని చెప్పారు. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయని ప్రస్తావించారు. మూడేళ్లలో 46.10 శాతం పెరిగాయని వెల్లడించారు. వ్యవస్థీకృత నేరాలు 25 నుంచి 451కు పెరిగి 1,704 శాతం వృద్ధిని నమోదు చేశాయని అన్నారు. ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి 9.48 శాతం వృద్ధి చెందాయన్నారు. మరోవైపు సైబర్ నేరాలు 25,373 నుంచి 22,000కు తగ్గి 13.29 శాతం, ఆర్థిక నేరాలు 37,690 నుంచి 32,684కు తగ్గి 13.28 శాతం క్షీణించాయని చెప్పారు. తీవ్ర నేరాల్లో 10.33శాతం తగ్గాయని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జనసేన సన్నద్ధం

- పొత్తు ధర్మం ఆధారంగా ఎన్నికల్లో పోటీ
- విధివిధానాలపై 14మందితో జనసేన కమిటీ



**అమరావతి, ఆగస్ట్ 28 :** స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సన్నద్ధమవుతోంది. ఈక్రమంలోనే విధివిధానాల రూపకల్పనపై 14 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలపై తొలి సమావేశం శుక్రవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జరిగింది. ఆయా జిల్లాల వారీగా బలాబలాలు, పోటీ చేసే స్థానాలపై ఈ సమావేశంలో అగ్రనేతలు చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలపై మంత్రి కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2021లో జరిగిన స్థానిక ఎన్నికల్లో ముందుకొచ్చిన జనసైనికులు, వీరమహిళలు ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల పొత్తుధర్మం పాటిస్తామని వ్యాఖ్యానించారు. స్థానిక ఎన్నికలపై కీలక అంశాలపై చర్చించామని మంత్రి తెలిపారు. యూత్‌ను లీడర్ షిప్ దిశగా తీసుకెళ్లేలా నిర్ణయించామని అన్నారు. ఈ ఎన్నికలపై 25 పార్లమెంట్‌లకు ప్రాతినిధ్యం అప్పగిస్తారని వెల్లడించారు. సెప్టెంబరు నెల అంతా పార్టీ బలోపేతం, నాయకత్వం బలంగా ఉండేలా చూసుకుంటామని చెప్పుకొచ్చారు. స్థానికంగా ఉండే పరిస్థితుల ఆధారంగా పోటీ చేయడంపై దృష్టిపెడతామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో స్థానిక ఎన్నికల్లో జనసేన ఎక్కడ పోటీ చేయాలనే విషయాలపై ఆత్మీయ సమావేశంలో చర్చించామని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి తెలిపారు. 2019 కంటే జనసేన ప్రాబల్యం పెరుగుతోందని అన్నారు. రానున్న ఎన్నికల్లో సీట్ల శాతం పెరిగితే బాగుంటుందని అనుకుంటున్నామన్నారు. తాము పోటీ చేసే స్థానాల్లో గెలవాలని నిర్ణయించామని తెలిపారు. క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారిని స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని నిర్ణయించామని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. జనసేన స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ఆత్మీయ సమావేశంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో తెగువతో పోటీ చేసిన 1000 మంది జనసేన అభ్యర్థులను సత్కరించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అభ్యర్థులకు ఘనంగా సన్మానించారు. 1000 మంది అభ్యర్థులను మంత్రి నాదెండ్ల మనోహర్ సత్కరించారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన వారికి జనసేన పార్టీ గౌరవం ఇచ్చింది. అభ్యర్థుల సత్కారంతో ఈ ఎన్నికల సన్నద్ధత సమావేశం ప్రారంభమైంది. ఈ ఎన్నికల్లో పార్టీ కోసం నిలబడిన వారికి జనసేన అధినాయకత్వం ప్రత్యేక గౌరవం ఇచ్చింది.



# కోడిపందాలను చట్టబద్ధం చేయలేం

- జంతు సంరక్షణలో పక్షులు కూడా భాగమే
- కోడి పందాలను సాంస్కృతిక వారసత్వంగా గుర్తించలేం
- సినిమాలు, ఆచారాలు చూపి.. పందాలను నడపడం సాధ్యం కాదు
- మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టీకరణ

**చెన్నై, ఆగస్ట్ 28 :** కోడిపందేలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ పందేలు నిర్వహించడం చట్టపరిధిలో పూర్తిగా నిషేధమని మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ స్పష్టం చేసింది. గతంలో అనుమతులిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టపరంగా చెల్లవని జస్టిస్ జి.ఆర్.స్వామినాథన్ వ్యాఖ్యానించారు. కోడిపందేల నిర్వహణ పౌరుల ప్రాథమిక హక్కు కాదని తేల్చిచెప్పారు. జంతు హింస నిరోధక చట్టం-1960 ప్రకారం కోడిపందేలు తీవ్ర నేరమని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ అభిప్రాయపడ్డారు. 'రిట్ ఆఫ్ మాండమస్' కింద అనుమతులు జారీ చేయలేమని తేల్చిచెప్పారు. కోడిపందేలకు 'సంస్కృతి' హోదా ఇవ్వలేమని పేర్కొన్నారు. సినిమాలు, ఆచారాల్లో ప్రసిద్ధి చెందినంత మాత్రాన ఈ పందేలను సాంస్కృతిక క్రీడగా గుర్తించలేమని తెలిపారు. జల్లికట్టు తరహాలో ప్రత్యేక చట్టసవరణ లేనంతవరకు మినహాయింపులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. కత్తులు కట్టకపోయినా పందేలు నేరమేనని చెప్పుకొచ్చారు. కత్తులు లేవనే సాకుతో ఈ పందేలకు అనుమతి కోరిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ చట్టంలో 'పక్షులు' కూడా భాగమేనని స్పష్టం చేశారు. జల్లికట్టు లాగా ప్రత్యేక చట్టసవరణ తీసుకువస్తేనే మినహాయింపు దక్కుతుందని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ స్పష్టం చేశారు. గతంలో కోడిపందేలకు అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చట్టవిరుద్ధమని జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్ వ్యాఖ్యానించారు. గత తీర్పులను భవిష్యత్తు కేసుల్లో నిదర్శనంగా పరిగణించరాదని తెలిపారు. ఆయా షరతులతో కోడిపం దేలకు అనుమతి ఇచ్చిన పాత ఉత్తర్వులపై రివ్యూ పిటిషన్‌లో కీలక తీర్పు వెల్లడించారు. కత్తులు కట్టకుండా నిర్వహించినా కోడిపందేలకు చట్టబద్ధత లేదని స్పష్టం చేశారు. పక్షులకు గాయాలు కాకుండా చూడాలనే షరతులతో ఇచ్చిన పాత అనుమతులు కూడా చట్టానికి విరుద్ధమేనని తెలిపారు. జంతు హింస నిరోధక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి ఈ పందేలకు అనుమతి ఇవ్వలేమని అన్నారు. కోడిపందేలకు అనుమతి ఇచ్చిన గత డివిజన్ బెంచ్ ఉత్తర్వులు 'పూర్తిగా అనవసరం' అని వ్యాఖ్యానించారు. తంజావూరు జిల్లా కలెక్టర్ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు మద్రాస్ హైకోర్టు అనుకూల తీర్పు ఇచ్చింది.



## గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

### ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎస్ సంజయ్ జాజు

**హైదరాబాద్, ఆగస్ట్ 28 :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ ని శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా గవర్నర్‌ను వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.

## కర్నాటకలో మరోమారు తప్పకున్న మంత్రి

### వాల్మీకి కుంభకోణం కేసులో నాగేంద్ర రెండోసారి రాజీనామా

**బెంగళూరు,ఆగస్ట్28 :** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వాల్మీకి కుంభకోణ ఆరోపణలపై ఆ పార్టీ నేత బి.నాగేంద్ర తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. గతంలోనూ ఇవే ఆరోపణలపై ఆయన పదవి నుంచి తప్పుకొన్నారు. డీకే శివకుమార్ సీఎంగా బాధ్యతల చేపట్టిన తర్వాత మంత్రివర్గంలో చేరిన నాగేంద్ర.. విపక్షాల అవినీతి ఆరోపణల వేళ మరోసారి మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటిస్తూ మీడియా ముందు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కార్పొరేషన్‌లో అకౌంట్స్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన పి.చంద్రశేఖరన్ 2024 మే నెలలో ఆత్మహత్య చేసుకున్నారు. కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ ఓ లేఖ రాశారు. కార్పొరేషన్ ఖాతా నుంచి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాకు రూ.89.63 కోట్లు, అక్కడి నుంచి మరికొన్ని ఖాతాలకు ఆ నిధులు బదిలీ అయినట్లు విచారణలో తేలింది. దీంతో అప్పట్లో రాజకీయంగా దుమారం రేగింది. ఈ వివాదం సమయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న నాగేంద్ర 2024 జూన్‌లో పదవికి రాజీనామా చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని నాగేంద్ర పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టాక రెండోసారి మంత్రివర్గంలో చేరారు. దీంతో ఆయన్ను తొలగించాలంటూ ప్రతిపక్షాలు మరోసారి రాజీనామా డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాయి. ఇటీవలి వర్షాకాల సమావేశాల సమయంలోనూ శాసనసభ లోపల, బయటా ఇదే అంశంపై భాజపా, జేడీఎస్ నిరసనలు తెలిపాయి. రాజకీయంగా ఒత్తిడి పెరగడంతో ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసిన అనంతరం నాగేంద్ర తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు.

# లాభాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అతర్జాతీయ మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు ఐటీ, ఫార్మా, మెటల్ స్టాక్స్ రాణించాయి. దీంతో సూచీల రెండ్రోజుల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 24,150 ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 77,128.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,933.59) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 77,357.97 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 330.92 పాయింట్ల లాభంతో 77,264.51 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 84.80 పాయింట్ల లాభంతో 24,175.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.39గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో



బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 88.30 డాలర్ల వద్ద కొనసాగు తుండగా.. బంగారం ఔన్సు 4603 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.








# త్వరలో జియో ఐపీఓ..

## సెబీ నుంచి గ్రీన్ సిగ్నల్

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన డిజిటల్ సేవల విభాగం జియోప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఐపీఓకు సంబంధించి మరో కీలక ముందుడుగు పడింది. ఐపీఓ ద్వారా నిధులు సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి కంపెనీ అనుమతి పొందింది. సుమారు 4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.37,700 కోట్లు) సమీకరించే అవకాశం ఉంది. దీంతో దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా జియో రికార్డు సృష్టించనుంది. జియో ప్లాట్‌ఫామ్స్ జూన్‌లోనే ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థకు ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఆగస్టు 28న సెబీ తుది పరిశీలన పొందింది. పబ్లిక్ ఇష్యూకు సెబీ పచ్చజెండా ఊపిన నేపథ్యంలో నియంత్రణ సంస్థల నిబంధనలకు లోబడి నిధులు సమీకరణకు సన్నాహాలు ప్రారంభించొచ్చు. డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ప్రకారం.. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 27 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. మొత్తం ఈక్విటీలో 2.9 శాతం మేర వాటాను తగ్గించుకోనుంది. కొన్నేళ్లుగా జియో ఐపీఓ కోసం మదుపర్లు, మార్కెట్ విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కంపెనీ 137 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ వద్ద సుమారు రూ.37,700 కోట్లు సమీకరించొచ్చని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఐపీఓ చరిత్రలో అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. ప్రస్తుతం హ్యుందాయ్ మోటార్ పేరిట రూ.27వేల కోట్ల ఐపీఓ రికార్డు ఉంది. త్వరలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ కూడా మెగా ఐపీఓకు సన్నద్ధమవుతోంది. సుమారు రూ.30వేల కోట్లు సమీకరించనుంది. జియోలో 2020లో మెటా రూ.43,574 కోట్లు (9.99 శాతం వాటా), గూగుల్ రూ.33,737 కోట్లు (7.73 శాతం వాటా) పెట్టుబడిగా పెట్టాయి. వ్యూహాత్మక పెట్టుబడిదారుల నుంచి మరో రూ.74,745 కోట్లు జియో సమీకరించింది.



# గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు గుప్పించాడు. శ్రీలంకతో రెండో టెస్ట్ డ్రా కావడంతో గౌతమ్ గంభీర్ ముఖం చాటేసాడని మండిపడ్డాడు. భారత్‌కు ప్రతికూల ఫలితాలు ఎదురైనప్పుడల్లా గౌతమ్ గంభీర్ మీడియాకు దూరంగా ఉంటాడని, యువ ఆటగాళ్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తాడని ఆరోపించాడు. భారత్ విజయం సాధించినప్పుడే మీడియా సమావేశంలో పాల్గొని ప్రగల్భాలు పలుకుతాడని విమర్శించాడు. శ్రీలంకతో తొలి టెస్ట్ విజయానంతరం మీడియాతో మాట్లాడుతూ.. గంభీర్ చేసిన వ్యాఖ్యలను కూడా రమేశ్ తప్పుబట్టాడు. తొలి టెస్ట్ విజయానంతరం గంభీర్ మాట్లాడుతూ.. ప్రస్తుత భారత జట్టు సంధి దశలో ఉందని చెప్పాడు. 'ర్యాంకింగ్స్ ముఖ్యం కాదు. టెస్ట్‌ల్లో టీమిండియా ఏ మాత్రం ఇబ్బంది పడటం లేదు. ఇంగ్లండ్ పర్యటన నుంచి మేం మెరుగైన ప్రదర్శనే చేశాం. హెడ్ కోచ్‌గా నా దృష్టిలో జట్టు పురోగతికి అంతిమ కొలమానం.. ర్యాంకింగ్స్, వ్యక్తిగత ప్రదర్శనల చుట్టూ ఉండే హడావిడి కాదు. జట్టు ట్రోఫీలు గెలవగలదా లేదా అన్నదే ముఖ్యం. ట్రోఫీలు గెలవడమే కోచ్‌గా నా పని. నేను పట్టించుకునేది, నమ్మేది కూడా అదొక్కటే. ఇతరుల అభిప్రాయాలు, ఇష్టాలతో నాకు పనిలేదు.' అని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలను గుర్తు చేసిన రమేశ్.. ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సాధించకుండా డబ్ల్యూటీసీ టైటిల్ ఎలా గెలుస్తారని ప్రశ్నించాడు. 'తొలి టెస్ట్ విజయం తర్వాత గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. భారత్ విజయం సాధిస్తేనే అతను మీడియాతో మాట్లాడుతాడనే విషయం అందరికి తెలుసు. ఓడితే ఇతరులను పంపిస్తాడు. ర్యాంకింగ్స్ ముఖ్యం కాదని, టెస్ట్‌లో భారత్ ఇబ్బంది పడటం లేదని అంటాడు. ఇలా ఎలా చెబుతాడు. ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉంటేనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించగలం. అలాగే రెడ్ బాల్ క్రికెట్‌లో భారత్ తడబడుతోందని యావత్ ప్రపంచానికి తెలుసు. నిద్రపోతున్న వారిని లేపవచ్చు. కానీ నిద్ర నటిస్తున్నవారిని ఎప్పటికీ లేపలేం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత్ గెలుస్తుందని నేను అనుకోవడం లేదు. అసలు ఫైనల్ చేరుతుందనే గ్యారెంటీ కూడా నాకు లేదు.'అని సదగోపన్ రమేశ్ విమర్శించాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భారత్ ఇంకా 7 టెస్ట్‌లు ఆడాలి. ఇందులో భారత్ కనీసం 7 లేదా 6 మ్యాచ్‌లు గెలవాలి. ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడిపోవద్దు. అప్పుడే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరగలదు. భారత్ తమ తదుపరి టెస్ట్ సిరీస్‌లను న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో ఆడనుంది. న్యూజిలాండ్ పర్యటనలో రెండు టెస్ట్‌లు, సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో 5 టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.



# జపాన్ ఏర్పాట్లపై బీసీసీఐ అసంతృప్తి

జపాన్ లోని ఐచి నగోయా వేదికగా సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న ఏషియన్ గేమ్స్ క్రికెట్ ఈవెంట్ కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అక్కడ క్రికెటర్ల కోసం చేసిన ఏర్పాట్లు, హోటల్ వసతులపై బీసీసీఐతో పాటు ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పరిస్థితులను సమీక్షించడానికి ఒక అబ్జర్వర్‌ను జపాన్ కు పంపాలని బోర్డు భావిస్తోంది. ఒకవేళ వసతులు ఏమాత్రం సరిగ్గా లేవని తేలితే ప్రధాన జట్టుకు బదులుగా 'బి' టీమ్ ను అక్కడికి పంపే అంశాన్ని బోర్డు పరిశీలిస్తోందని తెలుస్తోంది. జపాన్ లో క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై బీసీసీఐ వర్గాలు అన్ హేపీగా ఉన్నాయి. "ఏసీసీ సమావేశంలో జపాన్ ఒలింపిక్స్ నిర్వాహకులకు మా అభ్యంతరాలను తెలిపాం. క్రికెటర్ల కోసం డ్రెస్సింగ్ రూమ్ లను టెంట్లలో ఏర్పాటు చేశారు. పైగా వాష్ రూమ్స్ ఆ టెంట్ల నుంచి దాదాపు 500 మీటర్ల దూరంలో ఉన్నాయి. ఆటగాళ్లకు కేటాయించిన హోటల్ గదులు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయి" అని బోర్డు ప్రతినిధి తెలిపాడు. అబ్జర్వర్ ఇచ్చే గ్రౌండ్ రిపోర్ట్ ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. మహిళల క్రికెట్ ఈవెంట్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు, పురుషుల విభాగం మ్యాచ్ లు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 3 వరకు నిర్వహిస్తారు. చైనాలో చివరిసారిగా జరిగిన ఏషియన్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ గెలిచిన ఇండియా, ఈసారి కూడా టైటిల్ నిలబెట్టుకోవడానికి శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో బలమైన స్క్వాడ్ ను ప్రకటించింది.

# టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడం కష్టం

## హనుమ విహారి



శ్రీలంకతో రెండో టెస్ట్ డ్రా చేసుకున్న టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరడం చాలా కష్టమని వెటరన్ బ్యాటర్ హనుమ విహారి అన్నాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌ను భారత్ గెలిచి ఉంటే డబ్ల్యూటీసీ అవకాశాలు ఇంకాస్త మెరుగ్గా ఉండేవని అభిప్రాయపడ్డాడు. కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్ట్‌ను టీమిండియా చేజేతులా డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమిని తప్పించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన హనుమ విహారి.. శ్రీలంక పోరాట పటిమను ప్రత్యేకంగా కొనియాడాడు. ఈ సిరీస్‌ను భారత్ గెలిచినా.. శ్రీలంక మనసులను గెలిచిందని చెప్పుకొచ్చాడు. 'అద్భుతమైన పోరాటంతో శ్రీలంక మనుసులను గెలిచింది. సోనాల్ దినుషా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. తన ఫస్ట్ క్లాస్ అనుభవం చూపించాడు. స్వీప్, రివర్స్ స్వీప్ షాట్స్‌తో భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు చేశాడు. క్వాలిటి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలో అలా ఆడాడు. శ్రీలంక దిగ్గజాలైన కుమార సంగక్కర, మహేళ జయవర్ధనే, సనత్ జయసూర్య వంటి దిగ్గజ ఆటగాళ్ల తరహాలో సోనాల్ దినుషా గొప్ప ఆటగాడిగా ఎదుగుతాడు. భారత్ విషయానికి వస్తే.. టాస్ గెలవడం కలిసొచ్చింది. దేవదత్ పడిక్కల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో మూడో స్థానాన్ని భర్తీ చేశాడు. ఐపీఎల్, ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించాడు. కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ కూడా బాగా ఆడారు. ధ్రువ్ జురెల్ కూడా అద్భుతంగా ఆడాడు. టాప్-5లో ఆడే సామర్థ్యం తనకు ఉందని నిరూపించుకున్నాడు. ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను బాగా ఆడాడు. శుభ్‌మన్ గిల్ కూడా హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించాడు. యశస్వి జైస్వాల్ వైఫల్యమే ఆందోళనకు గురిచేసే విషయం. అతను మినహా బ్యాటింగ్ ఆర్డర్ మొత్తం అదరగొట్టింది. గత సిరీస్‌లతో పోల్చితో స్పిన్‌ను అద్భుతంగా ఆడింది. బౌలింగ్ విషయానికి వస్తే.. సిరాజ్ కాస్త అలసిపోయినట్లు కనిపించాడు. అతనికి ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి ఇచ్చి గుర్నూర్ బ్రార్‌ను ఆడించాల్సిందేమో. కుల్దీప్ యాదవ్ ఆడించినా బాగుండేది. సారాన్ష్ జైన్ వికెట్లు తీసినా.. అతని బౌలింగ్ శైలి శ్రీలంక పిచ్‌లకు సూటవ్వదు. చాలా స్లోగా బౌలింగ్ చేస్తాడు. దాంతో శ్రీలంక బ్యాటర్లు ఈజీగా స్వీప్ షాట్స్ ఆడారు. మానవ్ సుతార్ మాత్రం అదరగొట్టాడు. జడేజాకు పర్‌ఫెక్ట్ రిప్లేస్‌మెంట్ అతను. ఎలాంటి కండిషన్స్‌లోనైనా బౌలింగ్ చేయగలడు. ప్రసిధ్ కృష్ణ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ సిరీస్‌ను భారత్ 2-0తో గెలవాల్సింది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడం కష్టం. 2-0తో గెలిస్తే పరిస్థితి మెరుగ్గా ఉండేది. భారత్ ఇంకా 7 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. అందులో 6 గెలవాలి. న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా రెండు టెస్ట్‌లు గెలవాలంటే అద్భుతం జరగాలి. ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై ఐదు టెస్ట్‌ల్లో విజయం సాధించాలి. ప్రాక్టికల్‌గా ఇది అసాధ్యం.'అని హనుమ విహారి అభిప్రాయపడ్డాడు.

# కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేది

## మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచన



శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ తన దూకుడైన స్వభావంతో ఆటగాళ్లను ఉత్తేజరిచేవాడని తెలిపాడు. కొలంబో వేదికగా గురువారం ముగిసిన రెండో టెస్ట్‌లో సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమి నుంచి గట్టెక్కిన సంగతి తెలిసిందే. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను భారత్ చేజేతులా డ్రా చేసుకుంది. ఆఖరి రోజు ఆటలో నలుగురు బ్యాటర్లను ఔట్ చేయలేక మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. కోహ్లీ ఉండి ఉంటే అతను అరుస్తూ ఆటగాళ్లను అప్రమత్తం చేసేవాడని చెప్పుకొచ్చాడు.'టెస్ట్ క్రికెట్ ఆడటం అందరికీ చాయ్ తాగినంత ఈజీ కాదు బాస్. ఇది చాలా సుదీర్ఘమైన ఆట. ఈ ఫార్మాట్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూనే ఉండాలి. ఒకవేళ ఈ మ్యాచ్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే.. అతను నిరంతరం అరుస్తూ జట్టును అప్రమత్తంగా ఉంచేవాడని నాకు అనిపించింది. కొన్ని సందర్భాల్లో మనం 'బౌలింగ్ చేస్తూ ఉంటే చాలు.. అదే జరుగుతుంది. బంతి చాలా టర్న్ అవుతోంది. దానంతట అదే వికెట్ పడుతుందిలే' అని అనుకుంటూ మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకున్నామేమో అనిపించింది. భారత్ స్వయంగా సృష్టించుకున్న అవకాశాలు చాలా తక్కువ. మన ఆటగాళ్ల ఎనర్జీ లెవెల్స్ కూడా చాలా తక్కువగా కనిపించాయి. అందుకే విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని నేను అనుకుంటున్నా. ఎందుకంటే అతను 'కమాన్ సర్ఫరాజ్, కమాన్ జైస్వాల్' అంటూ ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపేవాడు. అలాగే సోనాల్ దినూషాను కూడా వదిలేవాడు కాదు. తన స్లెడ్జింగ్‌తో రెచ్చగొట్టేవాడు. కానీ భారత్ ఆటగాళు లాహిరు కుమారతో ఘర్షణకు దిగారు.'అని కైఫ్ అసహనం వ్యక్తం చేశాడు. సోనాల్ దినూషాను డీకోడ్ చేయడంలో భారత జట్టు పూర్తిగా విఫలమైందని కైఫ్ మండిపడ్డాడు. కవర్ డ్రైవ్ ఆడటంలో అతనికి ఇబ్బంది ఉన్నా.. ఆ దిశగా టీమిండియా బౌలింగ్ వ్యూహాలు కనిపించలేదన్నాడు. 'ప్రతీ బ్యాటర్‌కు ఏదో ఒక లోపం ఉంటుంది. ఆ లోపాన్ని కనుగొనడంలో భారత్ విఫలమైంది. నేను కేవలం శుభ్‌మన్ గిల్‌ను మాత్రమే నిందించడం లేదు. సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో బౌలింగ్ విభాగంతో పాటు కోచింగ్ సిబ్బంది దారుణంగా విఫలమైంది. అతనికి ఒక్క డ్రైవ్ షాట్ బాల్ కూడా వేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ తర్వాత డ్రైవ్ బాల్‌తోనే సోనాల్ దినూషాను సారాన్ష్ జైన్ ఔట్ చేశాడు. కానీ ఈ విషయాన్ని భారత బౌలర్లు మరిచిపోయారు. మహమ్మద్ సిరాజ్ ఫుల్ బాల్ వేసినా అతను తెలివిగా వదిలేసాడు. అతను షాట్లు ఆడటానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. దినూషాను లైట్ తీసుకోవడంతోనే విజయం చేజారింది'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.



# టెంప్‌సెన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్ బంపర్ లిస్టింగ్..

## ఇన్వెస్టర్ల సొమ్ము డబుల్

టెంప్‌సెన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్ సంస్థ.. స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌లో అదరగొట్టింది. శుక్రవారం ఈ కంపెనీ షేర్లు ఏకంగా 111 శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. అంటే ఐపీఓలో మదుపర్లు పెట్టిన సొమ్ముకు రెట్టింపు కంటే ఎక్కువ ప్రతిఫలం అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ.300 కాగా.. ఎన్ఎస్ఈలో ఈ కంపెనీ షేర్లు రూ.634 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించాయి. ఆపై రూ.634.85 వద్ద గరిష్ఠాన్ని తాకిన షేరు విలువ.. తర్వాత 8 శాతం మేర పతనమై రూ.582 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మొత్తం రూ.650 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఈ నెల 20న ప్రారంభమైన ఈ పబ్లిక్ ఇష్యూ 24న ముగిసింది. ఐపీఓలో ధరల శ్రేణిని రూ.285-300గా నిర్ణయించింది. పబ్లిక్ ఇష్యూలో రూ.555 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా, రూ.95 కోట్లు ఫ్రెష్ ఇష్యూ ద్వారా షేర్లను జారీ చేశారు. మొత్తం 184 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం నుంచి గ్రే మార్కెట్ ప్రీమియంలో మంచి ధర పలుకుతూ వచ్చింది. ఒక్కో షేరుకు రూ.300 లాభాన్ని అంచనా వేశారు. అందుకు అనుగుణంగానే షేర్లు నేడు బంపర్ ఎంట్రీ ఇచ్చాయి. థర్మల్ ఇంజినీరింగ్ ఉత్పత్తులు, స్పెషలైజ్డ్ కేబుళ్లను తయారీ చేసే ఈ కంపెనీ.. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ విస్తరణకు వినియోగించనుంది.



# టీఎంపీవీ కొత్త బ్రాండ్ టాటా.కార్స్

ముంబయి: కార్లు కొనుగోలు చేసే యువతను ఆకర్షించే లక్ష్యంతో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ (టీఎంపీవీ) గురువారం తన కొత్త బ్రాండ్ గుర్తింపు అయిన టాటా.కార్స్‌ను ఆవిష్కరించింది. మరింత స్మార్ట్, పర్యావరణ హిత, అనుసంధానిత మొబిలిటీ అనుభవాలను తీర్చిదిద్దేలా.. ప్రపంచ వ్యాప్తంగా సులభంగా అర్థమయ్యేలా టాటా.కార్స్ పేరు నిర్ణయించినట్లు కంపెనీ పేర్కొంది. 'ఈ రోజు పరిచయం చేస్తున్న టాటా.కార్స్ కేవలం కొత్త బ్రాండ్ గుర్తింపు కాదు. మేము ఊహించే భవిష్యత్ కోసం మా సంకల్ప ప్రకటన కూడా' అని టీఎంపీవీ ఎండీ, సీఈఓ శైలేష్ చంద్ర వెల్లడించారు.



# 'భోగి'లో శర్వానంద్ ఊర మాస్ లుక్

టాలీవుడ్ హీరో శర్వానంద్, దర్శకుడు సంపత్ నంది కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి' నుంచి చిత్ర బృందం తాజాగా ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసింది. రాఖీ పండుగ సందర్భంగా 'గంగ ఒక్కడే.. ప్రాణాలు ఐదు' అనే సెంటిమెంట్ క్యాప్షన్‌తో విడుదల చేసిన ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తెలంగాణ గ్రామీణ వాతావరణంలో సాగే ఈ చిత్రంలో శర్వానంద్ తాటి ముంజలు కోస్తూ సరికొత్త పల్లెటూరి మాస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఉత్తర తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నేపథ్యంలో 1960ల కాలం నాటి వాతావరణాన్ని సినిమాలో చూపించనున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. 'భోగి' చిత్రానికి సంబంధించిన దృశ్య ప్రభావాల పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి.

# విశ్వంభర కు డేట్ కష్టాలు!

హైదరాబాద్, ఆగస్టు 28. :

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'విశ్వంభర' విడుదల తేదీపై మరోసారి చర్చ మొదలైంది. తొలుత దసరా సీజన్‌లో విడుదలవుతుందని భావించినా.. తాజా పరిణామాలతో ఆ రేసు నుంచి సినిమా తప్పుకున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్‌లో విడుదల చేసే అవకాశాలను నిర్మాణ సంస్థ పరిశీలిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. డిసెంబర్‌లో భారీ పోటీ డిసెంబర్‌లో ఇప్పటికే ప్రభాస్ 'ఫౌజీ', బాలకృష్ణ చీదీఖ111, షారుఖ్ ఖాన్ 'కింగ్', 'అవెంజర్స్: డూమ్స్‌డే' వంటి భారీ చిత్రాలు బరిలో ఉన్నాయి. దీంతో 'విశ్వంభరకు సరైన రిలీజ్ డేట్ దొరకడం కష్టంగా మారింది. జనవరిలో 'కాకా'.. చిరంజీవి నటిస్తున్న మరో చిత్రం 'కాకా' జనవరి 13న విడుదల కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ 'విశ్వంభర' డిసెంబర్‌లో వస్తే నెల రోజుల వ్యవధిలోనే చిరంజీవి నుంచి రెండు భారీ సినిమాలు రానున్నాయి. సమ్మర్‌కు వాయిదా? 'విశ్వంభర'లో విజువల్ ఎఫెక్ట్స్ అత్యంత కీలకం. వీఎఫ్ఎక్స్ పనులు ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. దీంతో పూర్తి ఔట్‌పుట్‌పై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేసిన తర్వాతే కొత్త విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అవసరమైతే 2027 సమ్మర్‌కు వాయిదా వేసే అవకాశాలపైనా చర్చ జరుగుతోంది.






# దీపిక వ్యాఖ్యలతో స్పిరిట్ పై చర్చ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'స్పిరిట్' మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ సినిమాలో తొలుత కథానా యికగా బాలీవుడ్ నటి దీపిక పదుకొనే పేరు వినిపించిన సంగతి తెలిసిందే. అయితే అనంతరం ఆమె ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవడంతో పలు ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. తాజాగా పారితోషకం విషయంలో తనకు ఎదురైన అనుభవంపై దీపిక చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ఆజ్యం పోశాయి. పారితోషకంలో తేడాపై దీపిక ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీపిక.. సినీ పరిశ్రమలో పురుషులు, మహిళల మధ్య పారితోషకాల్లో ఉన్న వ్యత్యాసంపై మాట్లాడారు. ఓ సినిమాలో నటిస్తున్న అగ్ర కథానాయకుడికి నిర్ణయించిన పారితోషకం గురించి తనకు తెలుసని, తాను కూడా తన కెరీర్, మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుని తగిన పారితోషకం అడిగానని తెలిపారు. అయితే ఆ కథానాయకుడికి భారీ మొత్తంలో పారితోషకం చెల్లిస్తున్నామని, తనకు అడిగినంత మొత్తం ఇచ్చేందుకు చిత్ర బృందం వద్ద బడ్జెట్ లేదని చెప్పినట్లు వెల్లడించారు. అందుకే సినిమా నుంచి తప్పుకున్నా తనకు తగిన పారితోషకం ఇవ్వలేమని చెప్పడంతో ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు దీపిక తెలిపారు. అవకాశం చేజారిపోతుందనే భయంతో చాలామంది కథానాయికలు పారితోషకం విషయంలో రాజీ పడుతుంటారని, మహిళలు కూడా తమ పారితోషకం విషయంలో మరింత స్పష్టతతో, ధైర్యంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 'స్పిరిట్' గురించేనా? తాను చెప్పిన సినిమా ఏదో దీపిక వెల్లడించలేదు. సినిమా పేరును బయటపెట్టి మాట్లాడే వ్యక్తిని కాదని ఆమె స్పష్టం చేశారు. అయితే ఆమె చెప్పిన వివరాలు 'స్పిరిట్' సినిమాకు సంబంధించినవే కావచ్చని సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది.

# ఆ సినిమా చేయడం నా తప్పే: నయనతార

సినీ పరిశ్రమలో లేడీ సూపర్‌స్టార్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నయనతార.. స్టార్ హీరోలకు సమానంగా క్రేజ్, పారితోషికం అందుకుంటున్నారు. చిన్న చిన్న పాత్రలు, రెండో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత అగ్ర కథానాయికగా ఎదిగి వరుస విజయాలను సొంతం చేసుకున్నారు. తాజాగా కన్నడ స్టార్ హీరో యష్ నటిం చిన 'టాక్సిక్' చిత్రంతో ప్రేక్షకుల ముందు కు వచ్చారు. ఈ నేపథ్యంలో నయనతార గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్య లు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తన సినీ ప్రయాణంలో ఓ సినిమా చేయడం తాను తీసుకున్న అత్యంత చెత్త నిర్ణయమని ఆమె చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. 'గజినీ' చేయడం తప్పేనంటూ.. తాను నటించిన సినిమాల్లో 'గజినీ' చిత్రానికి అంగీ కరించడం తప్పేనని నయనతార గతంలో పేర్కొ న్నారు. 2005లో ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సూర్య హీరోగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆసిన్ కథానాయికగా నటించగా.. నయనతార రెండో కథానా యికగా కనిపించారు. పాత్ర విషయంలో అసంతృప్తి 'గజినీ' సినిమాలో తన పాత్రను సరిగా చూపించలేదని నయన తార అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలు స్తోంది. కథానాయి కకు దగ్గరగా ఉండే పాత్ర అని చెప్పి.. సినిమాలో తనను మరో విధం గా చూపించారని, అది తనను ఎంతో బాధిం చిందని ఆమె వెల్లడించారు. అందుకే ఆ సినిమాలో నటించడం తన జీవితంలో తీసుకున్న తప్పు నిర్ణయాల్లో ఒకటిగా భావిస్తున్నట్లు గతంలో చెప్పుకొ చ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్య మాల్లో మరోసారి చర్చనీ యాంశంగా మారాయి.





# కష్టాలే సినిమాల్లోకి తెచ్చాయి.. అనంతిక

'మ్యాడ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నటి అనంతిక సనిల్‌కుమార్.. '8 వసంతాలు' సినిమాతో మరింత గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె నటించిన 'రోమాంచకం' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 3న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా అనంతిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కుటుంబ నేపథ్యం, సినీ ప్రయాణంలో ఎదురైన సవాళ్ల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. చిన్నప్పటి నుంచే కళలంటే తనకు ఎంతో ఇష్టమని, ఆరో తరగతి నుంచే నృత్య ప్రదర్శనల్లో పాల్గొనేదాన్నని అనంతిక తెలిపారు. ఒక్కో ప్రదర్శనకు ఎంతో ఖర్చయ్యేదని, కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అమ్మానాన్నలు తనను ప్రోత్సహించారని చెప్పారు. తన కోసం అప్పులు చేసి మరీ కార్యక్రమాలకు పంపించేవారని, వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. తల్లిదండ్రులను గొప్పగా చూసుకోవాలనే లక్ష్యంతోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చినట్లు అనంతిక పేర్కొన్నారు. లుక్స్ కారణంగా అవకాశం కోల్పోయా సినీ ప్రయాణం ప్రారంభంలో తన రూపం కారణంగా కొన్ని అవకాశాలు చేజారిపోయాయని అనంతిక వెల్లడించారు. ఫొటోలు చూసి చిన్నపిల్లలా కనిపిస్తున్నావంటూ కొందరు తిరస్కరించేవారని చెప్పారు. తన రూపం కారణంగానే నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో అవకాశం కోల్పోయినట్లు తెలిపారు. అవకాశాలు చేజారినప్పుడు బాధ కలిగినా.. ప్రతికూల పరిస్థితులను సానుకూలంగా తీసుకుని ముందుకు సాగడమే తన నైజమని చెప్పారు. 'రోమాంచకం'పై పూర్తి నమ్మకం ప్రస్తుతం విడుదలకు సిద్ధమవుతున్న 'రోమాంచకం' సినిమాపై అనంతిక పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీవితంలో మనకు రాసిపెట్టినది ఎప్పటికైనా దక్కుతుందని పేర్కొన్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.